Assemblies Of The Living Elohim (1. Tim 3:15) India presents...........

Messianic Gentiles Newspaper    Satyamunakai Poratam  REGD. No. 67970/97

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper 67970/97
Postal Regd. No. H/APM/01/2024-2026
Valid upto 12/2026
Posted on 30th of Every Month
Annual Subscription Rs. 100/-
To :

Editor & Publisher :
Bro. Isaac E. Kusuma
Malikipuram - 533 253
Dr. B.R. Ambedkar Konaseema Dist., A.P., India.

Founder President:
A.O.T.L.E-India, Intl.
www.aotle-india.org
Phone : 98493 85038

E-mail : isaacekusuma@gmail.com

VOLUME : 23    JANUARY- FEBRUARY 2026    PAGES : 4    ISSUE 349-350

**హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు**

# బోధకులారా! మీరు బోధించేది ఏ సువార్త?

# విశ్వాసులారా! మీరు వినేది ఎవరి సువార్త?

సత్యసువార్త యెరూషలేమునుండి ప్రారంభం అయ్యింది. అసత్యసువార్త రోమ్ నుండి బయలుదేరింది.

- ఆ కాలమున సీయోనులోనుండి ధర్మశాస్త్రము యెరూషలేములో నుండి యావె వాక్కు బయలువెళ్లును. యెషయా 2:3
- మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములయందంతటను భూదిగంతములవరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను. అ॥ కార్య 1:8. బాప్తీస్మమిచ్చు యోహాను తన సువార్తను యూదయ అరణ్యమునుండి ప్రారంభించెను. మత్తయి 3:1-12
- యషువ మెస్సీయ తన సువార్తను గలిలయ ప్రాంతము నుండి ప్రారంభించెను. మత్తయి 4:23-25
- యషువ మెస్సీయ శిష్యులు యెరూషలేము నుండి వారి సువార్తను ప్రారంభించిరి (అ॥కార్య 1:8) అక్కడనుండి యూదయ, సమరయ, భూదిగంతముల వరకు సువార్తను చేసుకుంటూ వెళ్లారు. ముందు ఇశ్రాయేలీయులకు (మత్తయి 10:5-15) తరువాత అన్యులకు (అ॥కార్య 13:46-48) చెప్పుకుంటూ ప్రపంచమంతా ఆయన సత్యాన్ని బోధించారు. గనుక పైవచనములు అన్నీ సత్యసువార్త యెరూషలేము నుండి ప్రారంభించబడినదని మనకు తెలియపర్చుచున్నవి.

యెరూషలేమును సెంటర్ పాయింట్‌గా పరమతండ్రియైన యావె తీసికొని తన సత్యసువార్తను ప్రపంచానికి చాటి చెపుతూ ఉండగా, సాతాను రోమ్ను కోరుకొని రోమా దేశమునుండి తన అబద్ధపు సువార్తను ప్రారంభించాడు. యూదులుఇశ్రాయేలీయులు వేరు: రోమనులు వేరు, రోమనులు అన్యులు అన్యసాంప్రదాయం కలిగినవారు. రోమనులు సూర్యారాధికులు, విగ్రహారాధికులు, పరమతండ్రి భయము నెరుగని అంధకార అన్యులు. యూదులకు రోమనులకు అసలు ఏ విషయంలోను అతకదు. అలాంటి రోమీయులు మెస్సీయను నమ్మినట్లుగా నమ్మి లేఖనాలను ఆచారాలను మొత్తం మార్చివేసి క్రైస్తవ మతమును స్థాపించారు. వాస్తవానికి "క్రిస్టియన్" అనే మాట యూదులకు ఎవ్వరికీ తెలియదు. వారి గ్రంథాలలో కూడా ఆ పేరు లేదు. గనుక సువార్తలు రెండు అయ్యాయి.

1. **ఆది అపోస్తలుల ద్వారా యెరూషలేమునుండి ప్రారంభించబడిన సువార్త**
2. **అబద్దబోధకుల ద్వారా రోమ్ నుండి ప్రారంభించబడిన సువార్త**

ఈ రెండు సువార్తలు ప్రతీ వ్యక్తి తెలుసుకుంటేనే గాని "సత్యము" ఏమిటో అర్థం కాదు. అందుకే ఈ వ్యాసం వ్రాయవలసి వచ్చింది. దయతో పక్షపాత వైఖరి లేక డినామినేషన్ బేధం వదిలి సత్యాన్వేషణ చేసి సత్యసంబంధులు కావలసినదిగా కోరుచూ మీ కొరకే యిది వ్రాయుచున్నాను. ఈ వాస్తవాలను పరిశీలించండి: సత్యసంబంధులు కండి; పరలోక రాజ్యవారసులు అవ్వండి.

| **యెరూషలేము సువార్త**<br>**ఆది అపోస్తలులు బోధించిన సువార్త** | **రోమ్ సువార్త**<br>**రోమన్ కథోలిక్ పోపులు, బిషప్పులు**<br>**ప్రొటెస్టెంట్ రెవరెండ్లు, బిషప్పులు బోధిస్తున్న సువార్త** |
|---|---|
| 1. ఇది పరమతండ్రి యావె చేత ఏర్పాటు చేయబడినది | 1. ఇది రోమన్ కథోలిక్కుల ద్వారా సాతాను ఏర్పాటు చేసినది |
| 2. 12 మంది మెస్సీయ శిష్యులతో ప్రచారము చేయబడినది | 2. ఇది రోమ్ పోపు ద్వారా ప్రచారము చేయబడుచున్నది. |
| 3. మెస్సీయ శిష్యులకే అధికారము ఇయ్యబడినది | 3. రోమన్ పోపు అధికారిగా ప్రకటించుకొని చేస్తున్న పని |
| 4. ఇది పరమతండ్రి సువార్త | 4. ఇది సాతాను సువార్త |
| 5. ఇది ఐదుగురు పరిచారకులతో ముడిపడివుంది: ఎఫెస్సీ 4:13,14<br>1.అపోస్తలులు.................. మత్తయి 10:2-4<br>2.ప్రవక్తలు.......................అ॥కార్య 11:27<br>3. సువార్తికులు................ అ॥కార్య 21:8<br>4. కాపరులు....................యోహాను 21:15<br>5. ఉపదేశకులు................ 1కొరింథీ 15:1-3 | 5. ఇది అనేకులైన అబద్దబోధకులతో ప్రచారం చేయబడుతుంది. 2కొరింథీ 11:13-15<br>1. దొంగ అపోస్తలులు............ ప్రకటన 2:2<br>2. అబద్ధ ప్రవక్తలు................ మత్తయి 7:15<br>3. తప్పుడు సువార్తికులు...........గలతీ 1:6<br>4. దొంగ కాపరులు................అ॥ కార్య 20:29<br>5. అబద్ధ ఉపదేశకులు.............ఎఫెసీ 4:14 |
| 6. ఇది బండమీద వేయబడిన పునాది | 6. ఇది ఇసుకమీద ఉన్న పునాది |
| 7. ఇది సత్యమైన సువార్త | 7. ఇది భిన్నమైన సువార్త |
| 8. ఇది పరమతండ్రి సమాజము | 8. ఇది సాతాను సమాజము |
| 9. ఇది పరమతండ్రి పొలము | 9. ఇది సాతాను పొలము |
| 10. గోధుమలు మాత్రమే విత్తబడినవి | 10. గురుగులు విత్తబడుచున్నవి. |
| 11. వీరంతా మెస్సీయను నమ్మిన ఇశ్రాయేలీయులు + అన్యులు | 11. వీరు కేథలిక్స్+ప్రొటెస్టంట్స్=క్రైస్తవులు |
| 12. ఈ సేవకులు సమాజముల దూతలు | 12. క్రూరమైన తోడేళ్లు, అబద్ధ బోధకులు |
| 13. యషువ మెస్సీయను బోధిస్తారు. | 13. ఈసస్ క్రిస్టోస్, జీసస్ క్రైస్ట్, యేసుక్రీస్తు, ఈసామస్సీ అంటూ అసలు పేరు మార్చి బోధిస్తారు. |
| 14. ఎలోహీం ఒక్కడే అని బోధిస్తారు | 14. దేవుడంటే త్రిత్వం, ద్విత్వం అని బోధిస్తారు |
| 15. యావె నియామక కాలములను పాటిస్తారు లేవీ 23 అధ్యా, యోబు 24:1 | 15. కాలములను పండుగలను మార్చివేస్తారు దాని 7:25 |
| 16. యషువ మెస్సీయ నామములో బాప్తిస్మములు ఇస్తారు అ॥కార్య 2:38 | 16. పిత, పుత్ర పవిత్రాత్మ అంటూ చిలకరిస్తారు |
| 17. బైబిలు క్యాలెండరును అనుసరిస్తారు<br>1.నీసాన్/అబీబ్<br>2.జీఫ్/ఇయ్యార్<br>3. సీవాన్<br>4. తమ్మూజ్ | 17. రోమన్ క్యాలెండరును అనుసరిస్తారు<br>1. జనవరి<br>2. ఫిబ్రవరి<br>3. మార్చి<br>4. ఏప్రిల్ |

| | | | |
|---|---|---|---|
| | 5. అవ్<br>6. ఏలూల్<br>7. ఏతనీమ్/టి<br>8.బూల్/మార్హెసెవాన్<br>9. కిస్లేవ్<br>10. బెత్<br>11. శెబాట్<br>12. ఆదార్ | | 5. మే<br>6. జూన్<br>7. జూలై<br>8. ఆగష్టు<br>9. సెప్టెంబర్<br>10.అక్టోబర్<br>11. నవంబర్<br>12. డిసెంబర్ |
| 18. | హెబ్రీ భాషకు ప్రాముఖ్యత నిస్తారు. | 18. | గ్రీకు భాషకు, మరియు ఇతర భాషలకు ప్రాముఖ్యత నిస్తారు |
| 19. | వీరు పరమతండ్రిచే అభిషేకించబడిన సేవకులు | 19. | వీరు సాతానుచే అభిషేకించబడిన రెవరెండ్స్, బిషప్పులు |
| 20. | యషువ మెస్సీయ మరణం బైబిలు క్యాలెండరు ననుసరించి నీసాన్/అబీబ్ 14న అని బోధిస్తారు | 20. | గుడ్ ఫ్రైడే రోజున అని బోధిస్తారు. |
| 21. | యషువ మెస్సీయ పునరుత్థానం బైబిల్ క్యాలెండరు ననుసరించి నీసాన్/అబీబ్ 17న అని బోధిస్తారు | 21. | ఈస్టర్ సన్డే అని బోధిస్తారు. |
| 22. | విశ్రాంతిదినమున (షబ్బాత్) ఆరాధనలు చేస్తారు లూకా 23:56, అ॥కార్య 13:42,44 | 22. | సూర్యారాధన దినమైన ఆదివారమున ఆరాధనలు చేస్తారు |
| 23. | పస్కాపండుగ నుండి 7 విశ్రాంతిదినములు పాటిస్తేగాని పెంతెకోస్తు పండుగ రాదు | 23. | బైబిలు పండుగలతో వీరికి సంబంధం లేదు. |
| 24. | ఇరుకు మార్గము | 24. | విశాల మార్గము |
| 25. | విశ్వాసులను మెస్సీయానిక్స్/నజరీన్స్ అని పిలుస్తారు అ॥ కార్య 11:26, 26:28,1పేతురు 4:16 | 25. | క్రైస్తవులని పిలువబడతారు వీరి అనగా కేథలిక్ ం ప్రొటెస్టంట్ తర్జుమాలలో "క్రైస్తవులని" వ్రాసుకున్నారు. |
| 26. | మెస్సీయ మరణానంతరము సమాజము వారముల పండుగ (పెంతెకోస్తు పండుగ) నాడు కూడినది అ॥కార్య 2:1) ఇది ఇశ్రాయేలీయులకు ధర్మశాస్త్రము ఇవ్వబడిన నాటనుండి వాడుక అయినదే; | 26. | పునరుత్థానదినం ఆదివారం అంటూ సూర్యారాధన దినమైన/పనిచేయవలసిన దినమైన ఆదివారమున కూడుకుంటారు. |
| 27. | మెస్సీయ పుట్టినదినం పర్ణశాలల పండుగ దినములు అని బోధిస్తారు | 27. | డిశెంబర్ 25న క్రిస్మస్ అని ప్రవేశపెట్టి ప్రపంచాన్నే మోసం చేసారు. |
| 28. | విగ్రహారాధనను చేయరు వాటికి దూరంగా ఉంటారు. | 28. | విగ్రహాలను పెడతారు, పూజిస్తారు, పూజించమంటారు, మరియమ్మ బాలయేసు, యేసు, సిలువ విగ్రహాలు చేసి పెడుతుంటారు. |
| 29. | సాతాను తంత్రములను బాగుగా ఎరుగువారు, తొందరగా సాతానువలలో పడరు | 29. | పరమ తండ్రిని, ఆయన బోధను సాతాను అనువారు |
| 30. | యువ అంటే యావె రక్షకుడు మెస్సీయ అంటే యావె అభిషిక్తుడు అని నమ్ముతారు | 30. | రక్షకుడు, అభిషిక్తుడు అని మాత్రమే నమ్మింపజేస్తారు |
| 31. | ఇది సత్యసువార్త | 31. | భిన్నమైన సువార్త, భ్రమపరచు సువార్త, సాతాను సువార్త. |
| 32. | యషువ మెస్సీయ,ఆయన శిష్యులు హెబ్రీలోనే మాట్లాడారు అ॥ కార్య 21:40, 22:2, 26:14 | 32. | అరామయిక్ లో మాట్లాడారని, గ్రీకులో మాట్లాడారని చెపుతారు. |
| 33. | అపోస్తలులు బోధించిన నామము యషువ మెస్సీయ (యావెయే రక్షకుడైన అభిషిక్తుడు) ప్రతి తరములోనూ నేటివరకూ.... మరియు లేఖనము ఫరోతో ఈలాగు చెప్పెను–నేను నీయందు నా బలము చూపుటకును, నా నామము భూలోకమందంతట ప్రచురమగుటకును, అందునిమిత్తమే నిన్ను నియమించితిని రోమా 9:17 (యావె, యషువ మెస్సీయ నామము) | 33. | 2వ శతాబ్దం నుండి ఈసోస్ క్రిస్టోస్ అని పిలుచుట<br>1. (రక్షకుడు, అభిషిక్తుడు అనీ)<br>2. 1380 నుండి ఈసు క్రిస్టి అని<br>3. 1611 నుండి ఈసస్ క్రైస్ట్<br>4. 1700 నుండి జీసస్ క్రైస్ట్ అని<br>5. 1818నుండి యేసుక్రీస్తు అని ఇలా పేరు తర్జుమా రూపంలో మారుస్తూ మోసగిస్తున్నారు |
| 34. | వీరు ష్లికిమ్ (అంటే పంపబడినవారు ప్రత్యేకంగా పిలువబడి, నిర్ణయించబడినవారు | 34. | వీరు పోపులు, బిషప్పులు ప్రతీ పనికిమాలినవారు ఇందులో యాజకులే |
| 35. | యషువమెస్సీయ ప్రజలకు పరమతండ్రికి మధ్యవర్తి. 1తిమోతి 2:5, గలతీ 3:20,యోబు 9:33, | 35. | రోమన్ కథోలిక్ పోపు ప్రజలకు పరమతండ్రికి మధ్యవర్తి అని బోధించుట |
| 36. | ఒకే ఒక్క ఎలోహీం అని బోధించుట ద్వితీ 6:4 (షమా అంటారు ఇశ్రాయేలీయులు) (మెస్సీయానిక్ జ్యూయిష్ వెర్షన్స్) | 36. | దేవుడంటే అంటే ఒక్కడు కాదు ముగ్గురు అని పిత, పుత్ర పవిత్రాత్మ (కేథలిక్ వెర్షన్) తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ (ప్రొటెస్టెంట్ వెర్షన్) |
| 37. | యువమెస్సీయ, అపోస్తలులు హెబ్రీలోనే మాట్లాడారు అ॥ కార్య 21:40, 22:2, 26:14 | 37. | గ్రీకులో వ్రాసారని చెపుతారు కాని కాదు |
| 38. | త్రిత్వము, త్రియేక దేవుడు అనేవి వీరికి తెలియవు | 38. | త్రిత్వము అనేమాట 2వ శతాబ్దంలో టెర్టూలియన్ అనేవాడు మొదట ప్రవేశపెట్టాడు |
| 39. | నిజమైనవారు ఉన్నారు అ॥ కార్య 19:11,12 | 39. | అనుకరించు అబద్ధికులు ఉన్నారు. అ॥కార్య 19:13–16. ఈ అబద్ధికులను సాతానే వాడుకుంటూ, సాతానే లొంగదీస్తాడు |
| 40. | పడిపోని సేవకులు అన్ని సమయాల్లోనూ పరమతండ్రికి నమ్మకంగా జీవిస్తారు. పరలోకం చేరతారు. | 40. | పడగొట్టి ఎరచూపి తెచ్చుకుంటాడు. భ్రష్టులనుగా చేసి, బానిసలుగా వాడుకుంటాడు. లేక ఆఖరున చంపేస్తాడు మత్తయి 27:3–5 |
| 41. | సత్యసమాజములు స్థాపిస్తారు 1తిమోతి 3:15 | 41. | కౌజుపిట్ట సంఘాలు (యిర్మీయా 17:11) కౌజుపిట్ట సేవకులను తయారుచేస్తాడు |
| 42. | మంచిపోరాటం పోరాడతారు, పరుగు కడముట్టిస్తారు విశ్వాసమును కాపాడుకుంటారు 2తిమోతి4:7 | 42. | ఎరవేసి తెచ్చుకుంటాడు, పరమతండ్రి బిడ్డలను వ్యతిరేకంగా వాడుకుంటాడు. దేశదిమ్మరులుగా చేస్తాడు. ఆఖరున చంపేస్తాడు. మత్తయి 27:3–5 |
| 43. | హేతువడుగు వారికి సమాధానం చెపుతారు 1పేతురు 3:15,16, రాజుల యెదుట, ఘనుల యెదుట నిలబడతారు సామెతలు 22:29 | 43. | సైలెంట్ కిల్లర్స్ గనుక మౌనంగా ఉంటారు. కీర్తనలు 107:42, ఎప్పుడూ కుట్ర ఆలోచనలు ఆలోచిస్తూ కీడు కలిగించడానికే ఎదురు చూస్తూ ఉంటారు. |
| 44. | రాజీపడనొల్లని ఆత్మ | 44. | ఏ ఎండకు ఆ గొడుగు ఒగ్గురకం గల ఆత్మ |
| 45. | వాక్యం మాత్రమే చెపుతారు వివేచన కలిగి జీవిస్తారు. | 45. | ఎదిరిస్తారు, శాపాలు కొని తెచ్చుకుంటారు |
| 46. | ప్రత్యేకంగా ఉంటారు. పరిశుద్ధంగా జీవిస్తారు మూర్ఖులగు ఈ తరమువారికి వేరై ఉంటారు | 46. | భ్రష్టులుగా, అపవిత్రులుగా త్రాగుబోతులుగా, వ్యభిచారులుగా నానారకములైన చండాలమైన వారుగా జీవిస్తారు. |
| 47. | మ్రానుపై మూడు భాషలలో వ్రాసారు 1. హెబ్రీ, 2. గ్రీకు, 3. రోమా (యోహాను 19:20) | 47. | సిలువపై ఒకే ఒక్క భాషలో వ్రాసాడు. |

**ఇలాంటి వ్యత్యాసాలు ఇంకా చాలా ఉన్నాయి. వాటన్నిటిని మీరు తెలుసుకొనగోరినచో ఈ నెంబరుకు ఫోన్ చెయ్యండి : 98493 85038**

# బోధంటే ఏమిటి? బోధించాక ఏమిటి?

1. ఇది నీవు చేయవచ్చు కాని అది నీవు చేయకూడదు అని చెప్పుట ............................ ఆది 2:16,17
2. పరలోకపు తండ్రి నియమించిన న్యాయవిధులు ప్రజలకు తెలియపర్చటం..................... నిర్గమ 22:1
3. సృష్టికర్త యెడల భయభక్తులుగా ఉండదగిన మర్యాద నేర్పడం .............................. 2రాజులు 17:28
4. దుష్క్రియలు చేయక దుర్మార్గం విడిచిపెట్టేటట్లు త్రిప్పడం ................................. దానియేలు 12:3
5. శ్రేష్ఠమైన చక్కని మార్గాన్ని తెలియపర్చడం ............................................ 1సమూ 12:23
6. తిరుగుబాటును, పాపములను తెలియపర్చుట. ............................................ యెషయా 58:1
7. దోషమును, పాపమును కనుపరచుచూ తీర్పు తీర్చు శక్తితో మాట్లాడుట.......................... మీకా 3:8
8. సమయోచితమైన చక్కని ఆలోచన చెప్పడం .............................................. 1రాజులు 1:12
9. తప్పుని ఎత్తిచూపించి దానిని వదిలి బయటకు రమ్మని పిలుచుట ........................... యోహాను 15:22
10. హృదయ రహస్యములను బయలుపరిచే విమర్శ ......................................... 2కొరింథీ 14:24
11. అక్రమముగా నడుచుకొను వారికి బుద్ధి చెప్పడం ............................................ 1 థెస్స. 5:14
12. ధైర్యము చెడిన వారిని ధైర్యపరచుట.................................................... 1థెస్స 5:14
13. బలహీనులకు చేయూత నిచ్చుట........................................................ 1థెస్స 5:14
14. రహస్య పాపములను వెలుగులోనికి తీసుకు వచ్చుట ....................................... 2 సమూ 12:12
15. వేషదారులకు బుద్ధి చెప్పడం ......................................................... మత్తయి 3:7
16. న్యాయం కానిది తెలియపర్చటం ........................................................ మత్తయి 14:3,4
17. కొదువైన వాటిని చూపించుట........................................................... మార్కు 10:21
18. లోపములను సరిదిద్దుట .............................................................. తీతు 1:5
19. హేయక్రియలు తెలియపరచి తీర్పు తీర్చుట ............................................. యెహెజ్కేలు 22:2
20. వాక్యం చెప్పి గ్రుడ్డివాని కన్నులు తెరుచుట ........................................... అకార్య 26:18
21. సత్యమార్గమునకు మళ్లించుట......................................................... యాకోబు 5:19, 20
22. మరణము నుండి ఒక ఆత్మను రక్షించుట ............................................... యాకోబు 5:19, 20
23. పాపిని వాని తప్పు మార్గము నుండి మళ్లించుట.......................................... యాకోబు 5:19, 20
24. హెచ్చరించి పాపము చేయకుండా చూచుట ............................................... హెబ్రీ 10:26
25. విశ్వాసములో ఉన్న లోపమును తీర్చుట ................................................ 1థెస్స 3:10
26. గ్రుడ్డివారికి దారి చూపుట ............................................................ రోమా 2: 19, 20
27. తప్పు మార్గంలో పయనించే వానికి దారిచూపుట ........................................ అ॥కార్య 8:31
28. పూత ప్రసంగీకులను పూయవద్దని చెప్పుట ............................................. యెహెజ్కేలు 12:10
29. వదరబోతుల నోళ్లు మూయించుట ..................................................... తీతు 1:10,11
30. ఎదురాడువారిని ఖండించుట .......................................................... తీతు 1:9

31. మనుష్యుల కట్టడలను గద్దించుట.............................. తీతు 1:13,14
32. హితబోధకు అనుకూలమైన సంగతులు బోధించుట .............................. తీతు 2:1
33. మనస్సాక్షిచేత గద్దించబడే మాటలు వ్రాయుట.............................. యోహాను 8:6-9
34. శత్రు రహస్యములను బయలుపరచి, శత్రువును నిర్వీర్యపరచుట.............................. 2 రాజులు 6:8-13
35. విరోధులు ఎదురాడుటకును, కాదనుటకును వీలుకాని వాక్కును జ్ఞానమును కనుపరచుట .............................. లూకా 21:15
36. ధైర్యముగా పరమతండ్రి చెప్పినది చెప్పడం .............................. అ॥ కార్య 23:11
37. ఎదిరించడానికి వీలుకాని వాక్కు చెప్పుట.............................. అ॥ కార్య 6:10
38. ముఖాముఖిగా ఎదిరించడం .............................. గలతీ 2:11,12
39. పరమ తండ్రి యొద్దనుండి వచ్చిన దర్శనమును వివరించుట.............................. అ॥కార్య 21:10,11
40. మూర్ఖులగు ఈ తరము వారికి వేరై రక్షణ పొందుమని హెచ్చరించుట .............................. అ॥కార్య 2:40
41. ఖండించుట, తప్పు దిద్దుట, నీతియందు శిక్షచేయుట.............................. 2తిమోతి 3:17
42. విమర్శించుట .............................. 1కొరింథీ 14:24, (యెషయా 3:13,14, ప్రసంగి 12:14, ప్రకటన 19:11, యిర్మీయా 6:15, 1కొరింథీ 4:4, ద్వితీ 21:15, యెహెజ్కేలు 44:24, 1కొరింథీ 6:1-5)
43. శత్రువును మించిన జ్ఞానము బుజువుపర్చుట ..............................కీర్తనలు 119:98
44. బోధకులందరికంటే విశేష జ్ఞానము బుజువుపరచుట ..............................కీర్తనలు 119:99
45. వృద్ధులను మించిన జ్ఞానము చూపించుట .............................. కీర్తనలు 119:100

మొ॥నవి బోధలోని ముఖ్యాంశములు. బోధించువారు మెస్సీయవలె అధికారముతో బోధించాలి. మత్తయి 7:28,29. మెస్సీయవలె సత్యవంతులై యుండాలి. ఎలోహీం మార్గమును సత్యముగా బోధించాలి. ఎవనిని లక్ష్యపెట్టకూడదు. మోమాటము, ముఖస్తుతి చేయకూడదు. మత్తయి 22:16. పరమతండ్రికి తప్ప మనుష్యుల బెదిరింపులకు తల ఒగ్గకూడదు అ॥ కార్య 4:18-20, ఈ లోకాధికారుల యెదుట కూడ ధైర్యముగా మాట్లాడాలి అ॥ కార్య 26:28, 29. అత్యవసరమైతే మరణానికి కూడా వెనుకాడకూడదు అ॥కార్య 21:13, 25:11. దేహమును చంపుతానని బెదిరించువారికొరకు అసలు భయపడాల్సిందే లేదు మత్తయి 10:28. నిజమైన సువార్త చేయడం అంటే మిలటరీలో జాయిన్ అవ్వడం లాంటిది.

**విమర్శించి బోధించేది ఎవరు?**

బోధించడమంటేనే విమర్శించడం (1కొరింథీ 14:24) పరమతండ్రియైన యావె గొప్ప విమర్శకుడు. విమర్శించి బోధించేవాడు ఆయనే. ఆయన సేవకులు కూడా విమర్శించే బోధిస్తారు. విమర్శించుటవలన నిజమేదో తెలుస్తుంది. గనుక విమర్శ బోధకు అవసరం.

**యావె విమర్శకుడు:**

1. యెషయా 3:13,14:యావె వాదించుటకు నిలువబడియున్నాడు. జనములకు **విమర్శించుటకు** లేచియున్నాడు. యావె తన జనులు పెద్దలను వారి యధిపతులను విమర్శింప వచ్చుచున్నాడు.
2. ప్రసంగి 12:14:గూఢమైన ప్రతి యంశమును గూర్చి యావె **విమర్శ చేయునప్పుడు** ఆయన ప్రతి క్రియను అది మంచిదే గాని చెడ్డదేగాని తీర్పులోనికి తెచ్చును
3. ప్రకటన 19:11: ఆయన నీతినిబట్టి **విమర్శ చేయుచూ** యుద్ధము జరిగించుచున్నాడు
4. 1కొరింథీ 4:4: నన్ను **విమర్శించువాడు** సర్వాధికారియే
5. యిర్మీయా 6:15: వారు తాము హేయక్రియలు చేయుచున్నందున సిగ్గుపడవలసివచ్చెను గాని వారు ఏ మాత్రమును సిగ్గుపడరు; అవమానము నొందితిమని వారికి తోచనేలేదు గనుక పడిపోవు వారితో వారు పడిపోవుదురు. నేను వారిని విమర్శించు కాలమున వారు తొట్రిల్లుదురని యావె సెలవిచ్చుచున్నాడు.
6. మత్తయి 11:22, 24: **విమర్శ** దినమందు......

**యావె సేవకులు విమర్శకులు/తీర్పరులు:**

1. ద్వితీ 21:15 వారి (లేవీయుల నోటిమాట చేత ప్రతి వివాదమును దెబ్బ విషయమైన ప్రతి వ్యాజ్యమును విమర్శింపబడవలెను.
2. జనులు వ్యాజ్యమాడునప్పుడు నా విధులనుబట్టి వారికి తీర్పు తీర్చుటకై వారు తీర్పరులుగా (విమర్శకులుగా) నియమింపబడుదురు. యెహెజ్కేలు 44:24
3. 1కొరింథీ 14:24 అందరి బోధవలన తాను పాపినని గ్రహించి అందరి వలన విమర్శింపబడును. అప్పుడతని హృదయరహస్యములు బయలుపడును
4. పరిశుద్ధులు లోకమునకు తీర్పుతీర్చుదురు అని మీరెరుగరా? 1కొరింథీ 6:1-5

**యోహాను బోధను పరిశీలిద్దాం! (యోహాను చేసింది విమర్శబోధ కాదా?)**

- నీవు నీ సోదరుడైన ఫిలిప్పు భార్యయగు హేరోదియను ఉంచుకొనుట న్యాయము కాదని యోహాను చెప్పగా..............................మత్తయి 14:3
- హేరోదు తన సహోదరుడగు ఫిలిప్పు భార్యయైన హేరోదియను పెండ్లిచేసికొనినందున యోహాను-నీ సహోదరుని భార్యను చేర్చుకొనుట నీకు న్యాయముకాదని హేరోదుతో చెప్పెను........ మార్కు 6:17
- అయితే చతుర్థాధిపతియైన హేరోదు చేసిన సకల దుష్కార్యముల నిమిత్తమును, అతని సోదరుని భార్యయైన హేరోదియ నిమిత్తమును, యోహాను అతని గద్దించినందుకు.................లూకా 3:19

**నాతాను బోధను పరిశీలిద్దాం! నాతాను చేసింది విమర్శబోధ కాదా?)**

ప్రవక్తయైన నాతాను దావీదును ఊరియా భార్య విషయంలో గద్దించిన సంగతి కూడా చదవండి 2సమూ 12వ అధ్యాయం (నాతాను చేసింది విమర్శబోధ కాదా?)

బైబిలులోని బోధకులంతా విమర్శించే బోధించారు. తప్పుడు పనులు చేసేవారు విమర్శబోధ ముందు ఆగలేరు. విమర్శబోధను తట్టుకోలేరు. అందుకే సైడ్ అయ్యిపోతారు. సాతాను సంబంధులు వాళ్ల స్థానం నిలుపుకోలేక బయటకు పోతారు. (యెషయా 14:12,14) పొరుగువారి భార్యలను చూసి సకిలించువారు (యిర్మీయా 5:8) పొరుగువారి భార్యలతో వ్యభిచరించువారు (యిర్మీయా 29:22) మందిరమునకు వచ్చు స్త్రీలతో వ్యభిచార సంబంధములు కల్గియుండువారు (1సమూ 2:22) పరమతండ్రికి అసహ్యులు. అందుకాయన తన భార్యను విడనాడి మరియొకతెను పెండ్లిచేసికొనువాడు తాను విడనాడిన ఆమె విషయమై వ్యభిచరించువాడగును. మరియు స్త్రీ తన పురుషుని విడనాడి మరియొకని పెండ్లిచేసికొనిన యెడల ఆమె వ్యభిచరించునదగునని వారితో చెప్పెను. మార్కు 10:11,12

**(మెస్సీయ చెప్పిన ఈ మాటలు విమర్శించినట్లు లేవా?)**

భార్యను పరిత్యజించుట నాకు అసహ్యమైన క్రియయని ఇశ్రాయేలీయులు ఎలోహీంయగు యావె సెలవిచ్చుచున్నాడు. మలాకీ 2:16, 14,15 వచనాలు కూడా చదవండి. (ఈ వాక్యం విమర్శించినట్లు లేదా?) వ్యభిచారులు ఆయనకి సేవకులుగా ఉండకూడదు. వ్యభిచారులు ఆయన సేవకులు కారు. ముగ్గురు భార్యలను ఇద్దరు భార్యలను కలిగినవారు వాక్యప్రకారం వ్యభిచారులు గనుక సమాజంలో వారికి పదవులు గాని బలిపీఠం ఎక్కడానికి గాని అర్హతలు ఉండవు. వాక్యం తెలిసిన యాజకుడు వారిని సభ్యులుగా వచ్చి కూర్చుని వెళ్లిపోవడానికే అనుమతిస్తాడు గాని బోధకులుగా అభిషేకించడు. గనుక ఇలాంటి వ్యభిచారులు సంఘ కాపరులు ఎలా అవుతారు? అధ్యక్షపదవి ఆశించువాడు ఏకపత్నీపురుషుడై యుండాలని బైబిలు బోధిస్తుంటే (1తిమోతి 3:2) వ్యభిచారులను సేవకు ఎలా అభిషేకించాలి? వాళ్లు ఎవరికి సేవకులు? వాళ్లని యావె అంగీకరిస్తాడా? యావె వాళ్లను పిలిచాడా? రాజులను, యాజకులను కూడా వ్యభిచారులనుగా ఉండవద్దని బోధించిన యావె (ద్వితీ 17:17, లేవీ 21:7,13, సామెతలు 31:3) వ్యభిచారులను తన సేవకు పిలుచుటయా?

(బైబిలులో ఏ వ్యభిచారిని పోల్చుకుని మీరు సేవ చేస్తున్నారో చెప్పండి?) ఆయన పిలుపు లేకుండా సేవకని పరుగెట్టే దొంగబోధకులు వీరే. విశ్వాసులారా! మీ బోధకునికి ఎంతమంది భార్యలో అడిగి తెలుసుకుని అట్టి వ్యభిచార బోధకులను వదిలి సత్యమును వెంబడించండి. వ్యభిచార బోధకులు పరలోకమునకు అర్హులు కారు. ప్రజలు చెడునుకోరుకున్నంతగా మంచిని కోరుకోరు. చూడండి ఈ ప్రజలు ఎవరిని కోరుకున్నారో? అయితే మరి శిక్ష అనుభవించవలసి వచ్చినప్పుడు తట్టుకునే శక్తి ఈ ప్రజలకు ఉన్నదా?

మాకు బరబ్బాయే కావాలి............... (మత్తయి 27:20)
మాకు షేబయే కావాలి.. ................ (2సమూ 20:1-2)
మాకు ఆచారమే కావాలి................. (మత్తయి 15:6)
మాకు త్రాగుబోతు బోధకులే కావాలి........(మీకా 2:11)
మాకు మా రక్తసంబంధులే కావాలి........ (న్యాయాధి 9:1-4)
మాకు మా రాజే కావాలి.................. (1 సమూ 8:19,20)
మాకు అబ్షాలోమే కావాలి................ (2సమూ 15:10)
మాకు సంస్థే కావాలి.. ...................... (1రాజులు 22:6)
మాకు ఒక దేవత (బంగారు దూడ) కావాలి.(నిర్గమ 32:1)
మాకు దూడయాజకులే కావాలి.............(283 11:14,15, 13:9)
మాకు అనుకూల బోధకులే కావాలి........ (2తిమోతి 3:4)

ప్రజలకు సత్యము కన్నా అబద్ధములను, అబద్ధికులను నమ్మటే ఇష్టం (యిర్మీయా 5:30,31) కాని అబద్ధికులు అగ్నిగుండమునకే గాని పరలోకమునకు నిర్ణయింపబడినవారు కారు.

మరియు ప్రస్తుతము నందు సమస్త శిక్షయు దుఃఖకరముగా కనబడునేగాని సంతోషకరముగా కనబడదు హెబ్రీ 12:11. అలాగే ఈ వచనాలు కూడా చదవండి ఆమోసు 5:10, మీకా 7:4, హటరీషేయ 14:9, 2తిమోతి 4:3, సామెతలు 9:7,

నేను వారిని విమర్శించుకాలమున వారు తొట్రిల్లుదురని యావె సెలవిచ్చుచున్నాడు యిర్మీయా 6:15 ఆనాడు మెస్సీయ అపోస్తలుల బోధకు స్పందించిన వారిని,

**ఇప్పుడు ఎలా స్పందిస్తున్నారో వీరిని లేఖనాల ద్వారా చూద్దాం!**

1. ఆ మాటకు ముఖము చిన్నబుచ్చుకొని దు:ఖపడుచు వెళ్లిపోయెను........................మత్తయి 19:22
విశ్వాసులు/బోధకులైన మీరు ఎప్పుడైనా ఇలా ముఖం చిన్నబుచ్చుకున్నారా?
2. ఆయన విషయమై అభ్యంతరపడిరి..............................మత్తయి 13:26
విశ్వాసులు/బోధకులైన మీరు ఎప్పుడైనా అభ్యంతరపడ్డారా?
3. వారాయనను అపహసించిరి..............................మత్తయి 9:24
విశ్వాసులు/బోధకులైన మీరు ఎప్పుడైనా ఆయన సేవకులను అపహసించారా? ఆయనను ఏలాగు సంహరింతుమా అని విరోధముగా ఆలోచన చేసిరి..............................మత్తయి 12:14
4. విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకులనెవరినైనా చంపాలని ఆలోచనలు చేసారా ..
5. ఆయనను అధికారులకు అప్పగించారు..............................మత్తయి 27:1
విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకులనెవరినైనా ఈ లోకాధికారులకు అప్పగించారా? ఆయన సేవకులనెవరినైనా పోలీస్ స్టేషన్లకి, కోర్టులకి అప్పగించారా? (ఒక్కబోధ విషయంలోనే సుమా!)
6. ఆయన మతి చలించియున్నదని చెప్పి ఆయనను పట్టుకొనబోయిరి........................మార్కు 3:21
విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకులనెవరినైనా పిచ్చోళ్లని పేర్లు పెట్టి త్రోసివేసారా?
7. తమ్మును గూర్చియే చెప్పెనని గ్రహించి, ఆయనను పట్టుకొన సమయము చూచుచుండిరి. ..మత్తయి 21:45
విశ్వాసులు/బోధకులైనమీరు ఎప్పుడైనా మీ గూర్చే ప్రసంగం చేసాడని ఆయన సేవకులనెవరినైనా పట్టుకోవాలని చూసారా?
8. వారు వెర్రికోపముతో నిండుకొని, యషువను ఏమి చేయుదుమా అని మాటలాడుకొనిరి..లూకా 6:11
విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకులపై ఎప్పుడైనా వెట్టికోపం తెచ్చుకున్నారా? ఏమి చేస్తే బాగుంటుంది అని ఆయన సేవకుల విషయంలో ఆలోచించారా?
9. ఆయనను చంపవలెనని ఆయనకు విరోధముగా అబద్ధ సాక్ష్యము వెతుకుచుండిరి. మత్తయి 26:21
విశ్వాసులు/బోధకులైన మీరు ఏ సేవకుడినైనా చంపాలని గాని, చంపేస్తే మంచిది అని గాని ఆలోచించారా? పరమతండ్రి సేవకులపై అబద్ధసాక్ష్యములు ఎప్పుడైనా చెప్పారా?
10. ఆయన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని స్థితిలో పడిపోయారు.................. మత్తయి 22:45,46
విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకులైన వారు వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని స్థితిలో పడిపోయారా?
11. వారాయనను పట్టి ఈడ్చుకొనిపోయి..... లూకా 22:54
విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకుల నెవరినైన కొట్టడం, మొ॥నవి చేసారా?
12. ఆయన మీద రువ్వుటకు రాళ్లు ఎత్తిరి...యోహాను 8:59
విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకులపై చేతులెత్తి కొట్టబోయారా?
13. వాడు దయ్యము పట్టినవాడు వెట్టివాడు వాని మాట ఎందుకు వినుచున్నారనిరి..యోహాను 10:20
విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకులనెవరినైనా ఇలా సాతానుగాడని అన్నారా?
14. ఆయన మీద నిండా పగపట్టి ఆయనమీద నేరము మోపవలెనని..లూకా 11:54
విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకులెవరిమీదనైనా నిండా పగపట్టారా?
15. వారొకే పట్టుగా కేకలు వేసి వీనిని మ్రానుకేయమని అడిగిరి..లూకా 23:23
విశ్వాసులు/బోధకులైన మీరు దొమ్మీగా ఆయన సేవకులెవరిమీదకైననూ వెళ్లారా?
16. యూదులు అతనిని చంపనాలోచింపగా..- అ॥ కార్య 9:23,29రి
విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకులనెవరినైనా చంపాలనే ఆలోచన చేసారా?
17. మత్సరముతో నిండుకొని దూషించుచూ, సౌలు చెప్పినవాటికి అడ్డము చెప్పిరి....అ॥కార్య 13:45
విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకులనెవరినైనా దూషించుచూ కౌంటర్ వాక్యములు తీస్తున్నారా?
18. సౌలునకును-బర్నబాకును హింస కలుగజేసి వారిని తమ ప్రాంతములనుండి వెళ్లగొట్టిరి అ॥కార్య 13:50
విశ్వాసులు/బోధకులైన మీరు భక్తి మర్యాదలు గల స్త్రీలను ఎవరినైనా పురికొల్పి హింస కలుగజేసారా?
19. యూదులు అన్యజనులను పురికొల్పి వారి మనస్సులలో సహోదరులమీద పగపుట్టించిరి.అ॥కార్య 14:2
విశ్వాసులు/బోధకులైన మీరు అల్లరి జనాంగమును పరమతండ్రి సేవకులపై పురికొల్పారా?
20. అన్యజనులను యూదులును తమ అధికారులతో కలిసి వారిమీద పడి వారిని అవమానపరచి రాళ్లు రువ్వి చంపవలెనని యుండిరి..అ॥కార్య 14:6
విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకుల విషయములో ఇలాంటి కుట్ర ఆలోచనలు ఏమైనా చేసారా? అధికారులకు లంచాలు యిచ్చి ఇలాంటి దుర్మార్గపు పనులు ఏమైనా చేసారా?
21. యూదులు వచ్చి జనసమూహములను తమ పక్షముగా చేసికొని సౌలుమీద రాళ్లు రువ్వి అ॥కా14:19
విశ్వాసులు/బోధకులైన మీరు మాబ్ మనుష్యులతో కలిసి ఆయన సేవకులకు హాని తలపెట్టారా?
22. ఆమె యజమానులు తమ లాభసాధనము పోయెనని చూచి, సౌలును సీలను పట్టుకొని గ్రామపు చావిడిలోనికి అధికారులయొద్దకు ఈడ్చుకొని పోయిరి... అ॥కార్య 16:19
విశ్వాసులు/బోధకులైన మీరు మీ సంఘానికి గాకి మీ మిషనుకు గాని మీకు గాని లాభసాధనము పోతుందని ఆయన సేవకులను బాధలకు గురి చేసారా?
23. అయితే యూదులు మత్సరపడి పని పాటు లేక తిరుగు కొందరు దుష్టులను వెంటపెట్టుకొని గుంపులు కూర్చి పట్టణమెల్ల అల్లరిచేయుచు యాసోను ఇంటిమీద పడి.....అ॥కార్య 17:5
విశ్వాసులు/బోధకులైన మీరు ఇలాంటి గ్యాంగులతో కలిసి ఆయన సేవకులను అల్లరి చేసారా?
24. సౌలు ఎలోహీం వాక్యమును ప్రకటించుచున్నాడని తెలిసికొని అక్కడికిని వచ్చి జనసమూహములను రేపి కలవలపరచిరి......అ॥కార్య 17:3
విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకుల మీటింగులయొద్దకు వెళ్లి అల్లరి చేస్తున్నారా?
ఈ రిఫరెన్సులు కూడా చదవండి అ॥కార్య 17:18-19,32,33,18:5-7,12,13, 19:26-40,21:27-36
25. ఇటువంటివాడు బ్రతుకతగదు, వానిని చంపివేయుడని కేకలు వేసిరి..అ॥ కార్య 22:22
విశ్వాసులు/బోధకులైన మీరు ఆయన సేవకులనెవరినైనా వీళ్లు చస్తే బాగుండునని గాని ఎవరైనా వీళ్లని చంపేస్తే బాగుండునని గాని అనుకున్నారా?

అందుకే సువార్త సేవకు వచ్చువాడెవడైనా "తన ప్రాణమును సహా ద్వేషింపకుంటే" (లూకా 14:26) వాడు ఆయన శిష్యుడు కానేరడు. మెస్సీయ సేవకులు మెస్సీయవలెనే బోధిస్తారు, మెస్సీయవలెనే జీవిస్తారు. అవసరమైతే మెస్సీయవలెనే చస్తారు. మెస్సీయవలెనే బోధిస్తే, మెస్సీయకు వచ్చిన శోధనలే మీకు వస్తాయి. అపోస్తలుడైన సౌలు మెస్సీయవలెనే బోధించాడు, మెస్సీయవలెనే మరణించాడు. మెస్సీయనుపోలి జీవించాలనుకున్న ఏ సేవకుడైనా మెస్సీయవలెనే మరణిస్తాడు. గనుక మరణమనేది మెస్సీయ సేవకునికి ఏమీ కాదు.

# పస్కా పండుగ నీసాన్ 14వ తేదీ (24 గంటలు)
# పులియని రొట్టెల పండుగ నీసాన్ 15-21 (ఏడు దినములు)

- ❑ **ప్రతీ పండుగకు నియామక కాలము 24 గంటలు (లేవీ 23:32)**
- ❑ **నెలపొడుపుకి నియామక కాలము 24 గంటలు**
- ❑ **పులియని రొట్టెల పండుగకి నియామక కాలము రోజుకి 24 గంటలు**
- ❑ **పెంతెకోస్తుకి నియామక కాలము 24 గంటలు**
- ❑ **జ్ఞాపకార్థ శృంగధ్వనికి నియామక కాలము 24 గంటలు**
- ❑ **పాప ప్రాయశ్చిత్తానికి నియామక కాలము 24 గంటలు**
- ❑ **పర్ణశాలల పండుగకి నియామక కాలము రోజుకి 24 గంటలు**
- ❑ **అంత్యదినమునకు నియామక కాలము 24 గంటలు**
- ❑ **పస్కా పండుగను నీసాన్ 14 ఆరంభ సాయంకాలం నుండి లెక్కించాలి**

(నిర్గమ 12:7, లేవీ 23:5, సంఖ్యా 9:2, 28:16, యెహోషువ 5:10, 2దిన 35:1, ఎజ్రా 6:19, 2దిన 30:15, లూకా 2:41,42, యెహెజ్కేలు 45:21) లేవీ 23:5 పవిత్రమైన గ్రంథంలో కూడా చూడండి.

## నీసాన్ 14వ పస్కా పండుగ

| సాయంకాలము | ఉదయము |
|---|---|
| **యషువ మెస్సీయ శిష్యులతో కూర్చున్న సాయం కాలము** మత్తయి 26:20 **సాయంకాలమైనప్పుడు** ఆయన పండ్రెండు మంది శిష్యులతో కూడ భోజనమునకు కూర్చుండెను.<br>మార్కు 14:17 **సాయంకాలమైనప్పుడు** ఆయన తన పండ్రెండు మంది శిష్యులతో కూడా వచ్చెను.<br>**అపోస్తలుడైన సౌలు సాక్ష్యము చూడండి.**<br>1 కొరింథీ 11:23 సర్వాధికారియైన యషువ **తాను అప్పగింపబడిన రాత్రి** యొక రొట్టెను ఎత్తుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి | **అరిమతయియ యోసేపు వచ్చిన సాయంకాలము**<br>మత్తయి 27:57 యషువ శిష్యుడుగా నున్న అరిమతయియ యోసేపు అను ఒక ధనవంతుడు **సాయంకాలమైనప్పుడు** వచ్చి...<br>మార్కు 14:43 గనుక **సాయంకాలమైనప్పుడు** అరిమతయియ యోసేపు తెగించి, పిలాతు నొద్దకు వెళ్ళి యషువ దేహమును (తనకిమ్మని) యడిగెను. |

- ❑ **పులియని రొట్టెల పండుగను నీసాన్ 14 అంతిమ సాయంకాలం నుండి లెక్కించాలి**

(నిర్గమ 12:18, లేవీ 23:6, సంఖ్యా 28:17, యెహోషువ 5:11, 2దిన 35:17, ఎజ్రా 6:21, 2దిన 30:21, లూకా 2:43, యెహెజ్కేలు 45:21)

- ❑ **పస్కా పండుగ వేరు, పులియని రొట్టెల పండుగ వేరు. అది, ఇది ఒకటే అనేవాడు, వాడు ఎవడైనా సాతాను సంబంధే, అబద్ధ బోధకుడే, పస్కా అనునది ఒక ప్రత్యేక పండుగ దినము**

నిర్గమ 12:14, లూకా 2:41.

- ❑ **2దిన 35:17, మార్కు 14:1, ఇంగ్లీషులో చూస్తే అది ఇంకా బాగుగా ఋజువు అవుతుంది.**

2Chronicles 35:17, The Israelites who were present celebrated the Passover at that time and observed the feast of unleavened bread for seven days.

Mark 14:1, Now the Passover and the feast of unleavened bread were only two days away

"AND" అంటే "మరియు" అని : అదే – ఇది కాదు.

## నీసాన్ 14 పస్కా పండుగ అని పాత - క్రొత్త నిబంధనలు చెపుతున్నాయి: చూడండి ఈ వాక్యరుజువులు

| పాత నిబంధన | | క్రొత్త నిబంధన | |
|---|---|---|---|
| పస్కా పండుగ | నిర్గమ 12:43 | పస్కా పండుగ | మత్తయి 26:2 |
| ఈ పండుగను | నిర్గమ 12:47 | పండుగలో వద్దని | మత్తయి 26:5 |
| పస్కా పండుగ | లేవీ 23:55 | పండుగలో విడుదల | మత్తయి 27:15 |
| పస్కా పండుగ | ద్వితీ 16:1 | పండుగలో వద్దని | మార్కు 14:2 |
| పస్కా పండుగ | సంఖ్యా 28:16 | ఆ పండుగలో | మార్కు 14:12 |
| పస్కా పండుగ | యెహోషువ 5:10 | పస్కా పండుగప్పుడు | లూకా 2:41 |
| పస్కా పండుగ | 2దిన 35:1 | పస్కా పండుగకు | యోహాను 12:1 |
| పస్కా పండుగ | 2దిన 35:18 | ఆ పండుగకు | యోహాను 12:12 |
| పస్కా పండుగ | ఎజ్రా 6:19 | ఆ పండుగలో ఆరాధన | యోహాను 12:20 |
| పస్కా పండుగ | 2దిన 30:1 | పస్కా పండుగకు | యోహాను 13:1 |
| పస్కా పండుగ | 2దిన 30:2 | పస్కా పండుగైన పిమ్మట | అ.కార్య 12:4 |
| పస్కా పండుగ | 2దిన 30:5 | | |
| పస్కా పండుగ | యెహెజ్కేలు 45:21 | | |

| పాత నిబంధన గ్రంథములో పస్కా మరియు పులియని రొట్టెల పండుగ | | | | క్రొత్త నిబంధన గ్రంథములో పస్కా మరియు పులియని రొట్టెల పండుగ | | | |
|---|---|---|---|---|---|---|---|
| **నీసాన్ 14వ తేదీ పస్కా పండుగ** | | **నీసాన్ 15వ తేదీ పులియని రొట్టెల పండుగ -1** | | **నీసాన్ 14వ తేదీ పస్కా పండుగ** | | **నీసాన్ 15వ తేదీ పులియని రొట్టెల పండుగ -1** | |
| సాయంకాలం | ఉదయం | సాయంకాలం | ఉదయం | సాయంకాలం | ఉదయం | సాయంకాలం | ఉదయం |
| -సాయంకాలం నుండి మరుసటి సాయంకాలం వరకు ఒక రోజు (24 గం॥లు)<br>లేవీ 23:32<br>-సాయంకాలం చంపాలి నిర్గమ 12:3 -దాని రక్తం గడప కమ్మెలకు రాయాలి నిర్గమ 12:7<br>-ఆ రాత్రే దానిని కాల్చాలి, కాల్చిన మాంసమును పొంగని రొట్టెలతోను, చేదుకూరలతోను తినాలి. నిర్గమ 12:8 సంఖ్యా 9:11 -రాత్రి ఐగుప్తీయులను హతం చేయుట. నిర్గమ 12:29,30<br>-రక్తం చూసి ఇశ్రాయేలీయులను వదలివేయుట<br>నిర్గమ 12:13<br>-ఇది పస్కా పండుగ నిత్య మైన కట్టడ 12:14,43<br>-ఉదయం వరకు బయటకు వెళ్ళకూడదు నిర్గమ 12:22 | -ఐగుప్తీయులను ఇశ్రా రాత్రివేళ ఐగుప్తు నుండి యేలీయులు దోచుకొనుట నిర్గమ 12:35-36<br>- ఐగుప్తీయులు వారి శవములను పాతి పెట్టుకొనుచుండుట<br>- ఐగుప్తీయులను శవాలను ఇంకా పాతి పెడుతూనే ఉండగా ఇశ్రాయేలీయులు బయలుదేరుట సంఖ్యా 33:3 | - రాత్రివేళ ఐగుప్తు నుండి బయలుదేరుట.<br>ద్వితీ 16:1<br>- పస్కా పండుగకు మరునాడు ఐగుప్తునుండి బయటకు వచ్చుట<br>సంఖ్యా 33:3<br>- పులియని రొట్టెల దినమందే ఇశ్రాయేలీయులు ఐగుప్తు నుండి బయటకు వచ్చుట నిర్గమ 12:17<br>-ఐగుప్తునుండి బయటకు వచ్చిన దినము<br>నిర్గమ 13:3,4<br>-రామసేను నుండి బయలు దేరి సుక్కోతు చేరుట నిర్గమ 12:7 | | -యషువ శిష్యులు యషువకు పస్కాను సిద్ధపరచుట<br>మత్తయి 26:17-18<br>మార్కు 14:12-16<br>లూకా 22:7-13<br>-యషువ శిష్యులకు పస్కా ఇచ్చుట (రొట్టె ద్రాక్షారసం)<br>యోహాను 13:4-11<br>-ఇస్కారియోతు యూదా వారినుండి వెళ్ళిపోవుట<br>యోహాను 13:21-30<br>-ఇస్కరియోతు యూదా యషువను పట్టించుట<br>యోహాను 18:2-8<br>-అధికారులకు అప్పగించుట రాత్రంతా ఇటు - ఇటు త్రిప్పుట | -న్యాయసభలో విచారణ మొదలగునవి జరుగుట<br>- మ్రాను వేయుటకు ఆయనను అప్పగించుట<br>- రమారమి 3 గం॥లకు ఆయన చనిపోవుట<br>- అరిమతయియ యోసేపు యషువ శవమును తీసుకొని పోయి సమాధి చేయుట<br>- విశ్రాంతి దినము రాక మునుపే ఆయనను సమాధిలో ఉంచుట. | యషువ మెస్సీయ సమాధిలో ఉండుట. | |
| **పస్కా పండుగ** | | **పులియని రొట్టెల పండుగ -1** | | **పస్కా పండుగ** | | **పులియని రొట్టెల పండుగ -1** | |

Printed, Published and Owned by Isaac E. Kusuma and Printed at Ratna Offset Malikipuram - 533253, E.G.Dt., and Published at Malikipuram Editor Issac E. Kusuma. All rights reserved